

# రామ్‌తో మృణాల్

సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ తెలుగులో మరో బంపర్ ఆఫర్ కొట్టేసింది. ఉస్తాద్ హీరో రామ్ పోతినేని ప్రస్తుతం దర్శకుడు మహేష్ బాబుతో సినిమా చేయడానికి సిద్ధమవుతున్నాడు. ఈ దర్శకుడు 'మిస్ పోలిశెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. ఈ దర్శకుడు ఇటీవలే రామ్ పోతినేనికి ఓ ఫీల్ గుడ్ స్టోరీని న్యారేట్ చేశాడట. ఆ కథ రామ్ కి విపరీతంగా నచ్చడంతో వెంటనే ఒకే చెప్పేశాడట. అయితే ఈ సినిమాలో రామ్ సరసన హీరోయిన్ గా మృణాల్ ను ఫిక్స్ చేశారట మేకర్స్. ఈ విషయంపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది. మరి మృణాల్ తెలుగులో చేసిన గత రెండు సినిమాలు హాయ్ నాన్న, ది ఫ్యామిలీ స్టార్ ఫ్లాప్స్ గా నిలిచాయి. మరి రామ్ తో చేసే సినిమా ఆమెకు ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.



# దసరాకి గేమ్ ఛేంజర్ టీజర్?

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా వస్తున్న కొత్త చిత్రం గేమ్ ఛేంజర్. దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ లాంటి బ్లాక్ బస్టర్ తరువాత రామ్ చరణ్ నుండి వస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఇటీవల విడుదలైన రా మచ్చ మచ్చ సాంగ్ కి క్రేజీ రెస్పాన్స్ వచ్చింది. ఈక్రమంలోనే తాజాగా ఈ సినిమాకు సంబందించిన అప్డేట్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అదేంటంటే గేమ్ ఛేంజర్ టీజర్ అక్టోబర్ 12 దసరా కానుకగా విడుదల చేయనున్నారట మేకర్స్. త్వరలోనే ఈ విషయం పై అధికారిక ప్రకటన రానుంది. ఇక చాలా కాలంగా ఎదురుచూస్తున్న అప్డేట్ వస్తుండటంతో మెగా ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. మరి డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని సాధిస్తుందో చూడాలి.



# నా పేరు వాడొద్దు

## రకుల్ ప్రీత్ ట్వీట్

తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేసే క్రమంలో ఆమె తీవ్ర పదజాలం ఉపయోగించారు. కేటీఆర్ కారణంగా కొందరు హీరోయిన్లు త్వరగా పెళ్లి చేసుకుని ఇండస్ట్రీ నుంచి వెళ్లిపోయారని ఆరోపించారు. ఈ సందర్భంగా రకుల్ ప్రీత్‌సింగ్ పేరును కూడా ప్రస్తావించారు. అంతేకాదు, సమంత, నాగచైతన్య, నాగార్జున పేర్లను కూడా తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో రకుల్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. తనకు ఏ వ్యక్తి/ రాజకీయ పార్టీతో సంబంధం లేదని ప్రకటించారు.


# గాంధీ కథకు రహమాన్ మ్యూజిక్



జాతిపిత మహాత్మా గాంధీ జీవిత కథతో వెబ్ సిరీస్ రాబోతుంది. ఇప్పటివరకు ఆయనపై ఎన్నో సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లు కూడా వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరోసారి మహాత్ముడి కథతో వెబ్ సిరీస్ రాబోతుంది. స్కామ్ 1992, అలీఘర్, షాహిద్, స్కూప్ వంటి సంచలన చిత్రాలు తెరకెక్కించిన బాలీవుడ్ దర్శకుడు హన్సల్ మెహతా ఈ సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ఇక ఈ సిరీస్ లో గాంధీ పాత్రలో స్కామ్ 1992 నటుడు ప్రతీక్ గాంధీ నటించబోతున్నాడు. తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిన మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ ను మేకర్స్ ప్రకటించారు. అదేంటంటే ఈ సిరీస్ కు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో ఈ సిరీస్ పై ఇప్పటినుండి భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. వచ్చే ఏడాది గాంధీ వెబ్ సిరీస్ ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

# తృటిలో తప్పిన ప్రమాదం

మలయాళ బ్యూటీ ప్రియాంక మోహన్ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షాపింగ్ మాల్ ఓపెనింగ్ కోసం వేసిన స్టేజి కూలిపోవడంతో ఆమె కింద పడిపోయారు. ఇంతకీ అసలు విషయం ఏంటంటే. తొర్రూరు పట్టణ కేంద్రంలో కాసం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హీరోయిన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ప్రియాంక. ఈ ప్రారంభోత్సవ సమయంలో స్టేజ్ కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదం నుండి తృటిలో తప్పించుకున్నారు ప్రియాంక. ఇక అదే కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సి రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఆమెను హాస్పిటల్ కి తరలించారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336, EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999